

# బాంబు పేలుళ్ల ఘటనపై బాలల మానవీయ స్పందన

**ఖైరతాబాద్:** ఇటీవల నగరంలో చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల ఘటనపై చిన్నారుల అభిప్రాయాలు మనసును కదిలించేవిగా ఉన్నాయని మాంచెస్టర్‌లో ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీశైల్ రెడ్డి తెలిపారు. ఏదేని ఘటనపై పెద్దల ఆలోచనలతో పోలిస్తే పిల్లల యోచనలో మేధాశక్తి, సమైక్యత, మానవీయత ఎంతో ఉందన్నారు. మతసామరస్యాన్ని కాపాడే దృక్పథంతో 'చక్‌దే హైదరాబాద్' పేరుతో శాంతి జాగృతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులకు తెలిపారు. పేలుళ్ల ఘటనపై పిల్లల మనోభావాలను తెలుసుకునేందుకు చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఘటన మీకెలా తెలిసింది, మీరు అక్కడ ఉంటే ఏం చేసేవారు, ఘటనపై మీకేమనిపిస్తోంది వంటి ప్రశ్నలపై విద్యార్థుల స్పందన ఉన్నతంగా ఉందని, వారి అభిప్రాయాలను సమీక్షించిన డా॥ ఎ. కె. ప్రభాకర్ పేర్కొన్నారు. ఘటనపై మతాలకు అతీతంగా పిల్లలు మానవీయ విలువలు చూపించారు. నగరంలో 30 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. పిల్లలను శాంతికాముకులుగా తీర్చిదిద్దేందుకు ఆయా పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల పిల్లలందరికీ సౌధ రచించిన 'నల్ల గుర్రపు నాడా' పుస్తకాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. తొలి పుస్తకాన్ని శ్రీశైల్ రెడ్డి సాయి సిద్దార్థ పాఠశాల విద్యార్థినికి అందజేశారు. కవి సియస్‌యే షరీఫ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పై పుస్తక రచయిత, చిత్రకారుడు లక్ష్మణ్ ఏలే తదితరులు పాల్గొన్నారు.

# 'చక్‌దే హైదరాబాద్' కార్యక్రమం ప్రారంభం

సోమాజిగూడ, నవంబర్ 19 (మేజర్‌న్యూస్): లుంబినీ పార్కు, గోకుల్‌ఛాట్‌లలో బాంబు దాడులు జరిగిన నేపథ్యంలో మత సామరస్యాన్ని ప్రచారం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రవాస భారతీయుడు ఓవినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించాడు. శాంతిజాగృతి ఉత్సవాల పేరిట పాఠశాల విద్యార్థులకు మత సామరస్యాన్ని గురించి తెలియజేయడానికి 'చెక్‌దే హైదరాబాద్' అనే కార్యక్రమాన్ని సోమవారం శ్రీశైల్ రెడ్డి పంజగుల ప్రారంభించారు.

ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్య భావాన్ని పెంపొందించేందుకు తాము ప్రయత్నిస్తున్నామని, అందుకోసమే ఈకార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసందర్భంగా న్యాసిల బస్ లిటరేచర్ ప్రచురణ సంస్థ వెలువరించిన 'నల్లగుర్రపు నాదా' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, ప్రముఖచిత్రకారుడు లక్ష్మణ్ ఏలె, రచయిత ఏ.కె. ప్రభాకర్ పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రవాసభారతీయుడు శ్రీశైల్‌రెడ్డి తదితరులు

# ఎవరో ఒకరు... ఎపుడో అపుడు...

## మతసామరస్యం కోసం ప్రవాసాంధ్రుడి ప్రచారం



హైదరాబాద్, న్యూస్‌టుడే: ఉగ్రవాద బాంబు పేలుళ్లు... ఆపై ఆవేశకావేషాలు... వెంటనే దీనంతటికీ ఒక మతస్థులే కారణమన్న చిత్రణలు... ఇలాంటి ఘటనలు దేశంగాని దేశంలో ఉంటున్న ఓ తెలుగువాడి మనసును కలచివేశాయి. అందుకే మతసామరస్య సందేశాన్ని ప్రచారం చేయడానికి నడుం బిగించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీశైల్ రెడ్డి పంజుగుల బ్రిటన్‌లోని మాంచెస్టర్ ఇంగ్లిష్ అకాడమిలో ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. కొద్దినెలల క్రితం హైదరాబాద్ జంట పేలుళ్లలో 44 మంది దుర్మరణం పాలవడం ఆయన్ను తీవ్రంగా కదిలించింది. ఆ దుర్ఘటన తర్వాత మతాలతో ప్రమేయం లేకుండా నగర ప్రజలు చూపిన సంయమనం, సామరస్యం శ్రీశైల్‌ను ఆకట్టుకున్నాయి. శాంతి, సామరస్యాల సందేశాన్ని పిల్లలు చిన్నతనంలోనే అవగాహన చేసుకునేలా ఏదైనా చేయాలని తలపెట్టారు. ఏ మతస్థుడైనా మనిషేనన్న సందేశాన్నిచ్చే 'నల్లగుర్రపు నాడా' అనే నవలికను ఎంచుకున్నారు. ఈ పుస్తకం 10వేల ప్రతులను కొనుగోలు చేసి 16 ఏళ్లలోపు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందు కోసమే రాష్ట్రానికి వచ్చి... నవలా రచయిత సౌదా కలిసి 'చక్‌దే హైదరాబాద్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లోని 30 పాఠశాల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'నల్లగుర్రపు నాడా' పుస్తకాలను అందజేయడం ప్రారంభించారు.

SPREADING PEACE MESSAGE

HINDU 19/11/08

# Literature to mend fences

## NRI buys 10,000 copies of a book to be circulated for strengthening communal harmony

Swathi.V

**HYDERABAD:** 'Nalla Gurrapu Naada', Telugu fiction by an avant-garde litterateur, is all set to hog the limelight in the context of the recent twin blasts in the city. Ten thousand copies of the book have been bought by an NRI professional to be circulated among students below the age of 16 in an attempt to spread the message of peace and communal harmony.

Inspired by the restraint and resilience displayed by Hyderabadis in the aftermath of the twin bomb blasts, Srisail Reddy Punjugula, Operations Manager in Manchester Academy of English in the U.K., is coming up with a programme to save the qualities from slipping into oblivion.

### Two-way programme

Named 'Chak De Hyderabad', it will be a two-directional programme to be carried out in association with 'New Syllabus Literature', a publishing agency run by the author of the book, Sauda alias P.Karunanidhi.

As part of the programme, about 30 schools from the districts of Hyderabad, Ranga Reddy, Khammam, Mahabubnagar and Nizamabad will be visited where



*Srisail Reddy Punjugula*

copies of the book—Srisail's favourite--will be distributed free of cost to teachers and the students. The second part of the programme comprises publishing of an anthology containing students' versions of the blasts. "So far, the discourse of communal bigotry has been confined to the intellectual camps. My aim behind the distribution of the book is to bring it into public focus," says Mr. Reddy.

The plot of 'Nalla Gurrapu Naada' seeks to debunk the notions of patriotism and accompanying communal fallacies. Published for the first time in 2003, the book had already sold 4,000 copies. Sauda's books are seldom sold in bookshops due to their high price. Instead, he undertakes door-delivery to whoever orders for them. Mr. Sauda can be contacted on 92471 50243.